ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
ఆదివారం 14 ఏప్రిల్ 2024



నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు 8లో..

మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి 8లో..



అన్నపూర్ణ ప్రాజెక్ట్ (ఫైల్)

వెక్కిరిస్తున్న పర్యాటకం

- ప్రారంభోత్సవానికే పరిమితమైన మిడ్ మానేరు జలవిహారం
- కార్మిక, ఆధ్యాత్మిక క్షేత్రానికి... పర్యాటక సొబగులు దూరమేనా
- జిల్లాలో మిడ్‌మానేరు, అనంతగిరి ప్రాజెక్ట్‌ల వద్ద ప్రతిపాదనలు
- అనంతగిరి ప్రాజెక్ట్‌లో 40 ఎకరాల్లో ఐలాండ్

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

కార్మిక, ధార్మిక, ఆధ్యాత్మిక కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు పర్యాటక సోబగులకు గత సంవత్సరం జల విహారం ప్రారంభోత్సవంతో తొలి అడుగు పడిందని భావించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఏర్పడిన ఎత్తిపోతల అవాంతరాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి చేరిపోయి జల విహారం వెక్కిరిస్తోంది. గత సంవత్సరం ఆగస్టు 18న అప్పటి మంత్రులు కే తారకరామారావు, శ్రీనివాస్‌గౌడ్ సిరిసిల్ల బ్యాక్ వాటర్ కరకట్ట వద్ద బోటు విహారాన్ని ప్రారంభించారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు జల విహారం కోసం సిరిసిల్ల ప్రజలు ఎదురుచూసినా ప్రారంభంతోనే ముగిసిపోయింది. అప్పటి మంత్రులు మాత్రం జల విహారం చేసినా బోట్లు కొనసాగకుండానే మూలన పడ్డాయి. తిరిగి ప్రారంభించే పరిస్థితులు లేకుండా నీటి నిల్వలు తగ్గిపోయాయి. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ప్రసిద్ధి చెంది ఆధ్యాత్మికతకు పర్యాటకం తోడవుతుందని భావించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలకు సిరిసిల్ల మానేరు తీరంలోని రాజరాజేశ్వర మిడ్‌మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ, అనంతగిరి ప్రాజెక్ట్‌లు కీలకంగా మారాయి. ఈ ప్రాజెక్ట్‌ల వద్ద పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని 2021 జూలై 4న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అనంతగిరి పోచమ్మను దర్శించుకుంటానని అన్నపూర్ణ అనంతగిరి, శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లను పర్యాటక అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. వేములవాడ అధ్యాత్మికతకు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు పర్యాటకం కూడా స్వాగతం పలుకుతుందని భావించినా ఆచరణలోకి మాత్రం రాలేదు. గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు రెండు ప్రాజెక్ట్‌ల వద్ద పర్యాటక పరిశీలనలు జరిగాయి. మిడ్ మానేరు వద్ద కోడుముంజ గుట్టలకు కలుపుకొని రోప్‌వేలు కాటేజీల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. అదేక్రమంలో మిడ్ మానేరు బ్యాక్ వాటర్ సిరిసిల్ల కరకట్ట వద్ద బోటును కూడా సిద్ధం చేసిన కొవిడ్‌తో ప్రారంభానికి నోచుకోలేదు. శాసనసభ ఎన్నికల క్రమంలో గత సంవత్సరం అగష్టు 18న హడావుడిగా నామమాత్రంగా ప్రారంభోత్సవం చేసి వదిలేశారు. సిరిసిల్లకు రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మిడ్ మానేరులోని అందాలను చూసే విధంగా విహరించే అవకాశం అందు బాటులోకి వస్తుందని అనుకున్నా ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీరు లేకపోవడంతో ఇప్పట్లో పర్యాటకంపై జిల్లా ప్రజలు ఆశలు వదులుకుంటున్నారు.




శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్ (ఫైల్)

● ఐలాండ్ అభివృద్ధికి మోక్షం కలిగేనా?

ఇల్లంతకుంట మండలం అనంతగిరి వద్ద గుట్టలను అనుసంధానం చేస్తూ అన్నపూర్ణ, అనంతగిరి ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇక్కడే ఆసియాలోనే అతిపెద్ద సర్జిఫూల్ బావిని కూడా నిర్మించారు. ప్రాజెక్ట్‌లో మధ్యలో ఉన్న 40 ఎకరాలతో ఉన్న గుట్టను ఐలాండ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించినా ప్రతిపాదనలకు మోక్షం కలుగుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రాజెక్ట్ వద్ద సిరిసిల్ల, కరీంనగర్, సిద్ధిపేట జిల్లాల ప్రజలకు ఎంతో ఇష్టమైన పోచమ్మ తల్లి దేవాలయం కూడా ఉంది. పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఇక్కడికి వచ్చే పర్యాటకులు, యాత్రికులకు ప్రాజెక్ట్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతుందని భావిస్తున్నారు. జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణలోని అన్ని జిల్లాలతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు ప్రతీయేడు లక్షల సంఖ్యలో వచ్చి పోతుంటారు. మిడ్ మానేరు, అనంతగిరి ప్రాజెక్ట్‌లను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని గత ప్రభుత్వం భావించింది. మిడ్ మానేరు ప్రాజెక్ట్ వద్ద బోటింగ్‌తో పాటు అడ్వేంచర్ పార్కు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొత్త ప్రభుత్వంలో పర్యాటక అభివృద్ధికి బాటలు వేయాలని ఈ ప్రాంతావాసులు కోరుకుంటున్నారు.



గత సంవత్సరం బోటు ప్రారంభించిన అప్పటి మంత్రులు (ఫైల్)



నాడు మిడ్‌మానేరులో జలకళ ఉన్నప్పుడు ఠీవీగా కనిపిస్తున్న బోటు

అప్పుడు ఠీవీగా.. ఇప్పుడు నీరసంగా

సిరిసిల్ల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మిడ్‌మానేరు జలాశయం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు 2023లో అప్పటి మంత్రులు అట్టహాసంగా బోట్లను ప్రారంభించారు. తరువాత వాటిని పట్టించుకోలేదు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఒక్క ట్రిప్పు కూడా తిరగకుండానే బోటింగ్ నిలిచిపోయింది. ఎవరైనా ప్రాజెక్టు చూసేందుకు వచ్చిన వారికి మాత్రం నీటిలో ఠీవీగా నిల్చున్న బోట్లు కనిపించేవి. పరిస్థితులు మారాయి. కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడంతో మిడ్‌మానేరుకు నీరు రావడం నిలిచిపోయింది. దీంతో ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ చేరువలోకి వచ్చింది. నాడు భారీగా ఉన్న నీటిలో ఠీవీగా కనిపించే బోట్లు నేడు కొద్దిపాటి నీటిలో నీరసంగా కనిపిస్తున్నాయి..



ప్రస్తుతం ఎండిన మిడ్ మానేరు కరకట్ట వద్ద బోటు

ఎండకు ఉపశమనం... రైతుకు భయం

సిరిసిల్ల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): భగ్గుమన్న ఎండలకు శనివారం కాస్తా విరామంతో ఉపశమనం కలిగినా రైతులు మాత్రం కమ్ముకున్న మబ్బులు పడుతున్న చినుకులను చూసి భయపడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు, అకాల వర్షానికి కోతకు వచ్చే పంట ఏమవుతుందనో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు జిల్లాలో పలు చోట్ల వర్షపు జల్లులు పడ్డాయి. సిరిసిల్లలో 0.3 మిల్లీమీటర్లు, కోనరావుపేటలో 0.2, ఎల్లారెడ్డిపేటలో 1.7, గంభీరావుపేటలో 0.3, ముస్తాబాద్‌లో 2.1, తంగళ్లపల్లిలో 1.8, ఇల్లంతకుంటలో 1.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మరో రెండురోజులు వర్షాలు ఉంటాయనే హెచ్చరిక రైతుల్లో అందోళన నింపింది. జిల్లాలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు చేరుకోవడంతో ఇబ్బందులు పడ్డా ప్రజలకు శుక్రవారం నుంచి ఉపశమనంగా మారింది. శనివారం జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 23.2, గరిష్ఠ ఉష్ణోగ్రత 37.4 డిగ్రీలు నమోదైంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో కోనరావుపేటలో 37.4, సిరిసిల్లలో 37.2, ముస్తాబాద్‌లో 36.9, బోయినపల్లిలో 36.2, వేములవాడలో 35.7 గంభీరావుపేటలో 35.0, రుద్రంగిలో 33.3 డిగ్రీల ఉష్ణోగ్రతుల నమోదయ్యాయి.

గ్రామపంచాయతీ ఎదుట యువకుల నిరసన

గంభీరావుపేట, ఏప్రిల్ 13: గంభీరావుపేట గ్రామ పంచాయితీ ఎదుట యువకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. బరిగెల గూడెం కాలనీ సమీపాన చింత పోచమ్మ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయిందని ఆరోపించారు. మురికి కాలువలు తీయక దుర్గంధం వెదజల్లుతోందని వాపోయారు. పరిస్థితి ఇదే విధంగా ఉంటే విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంభందిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, ఆదిత్య, నరేందర్, శ్రవన్, శ్రీకాంత్, సతీష్, మధు, సాగర్, ఎగదండి అర్జున్ ఉన్నారు.

సెల్‌ఫోను అప్పగింత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13: పోగోట్టుకున్న సెల్‌ఫోనును పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ యాప్ ద్వారా గుర్తించి ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బాధితుడు తాటిపెల్లి పర్శరాములుకు అప్పగించామని ఎస్‌ఐ రమాకాంత్ శనివారం తెలిపారు. బాధితుడు తన సెల్‌ఫోను పోయిందని పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. దాంతో అతడి సెల్‌ఫోను ఐఎంఈఐ నంబర్ సహాయంతో యాప్‌లో నమోదు చేయడంతో సెల్‌ఫోను దొరికిన వ్యక్తిని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. బాధితుడు పర్శరాములకు సెల్‌ఫోనును అప్పగించామని చెప్పారు. సెల్‌ఫోను పోయిన వ్యక్తులు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

ఉపాధ్యాయుల్లో సామాజిక స్పృహ పెరగాలి

- అఖిల భారత రచయితల వేదిక అధ్యక్షుడు జూకంటి జగన్నాథం - ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న జూకంటి జగన్నాథం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 13: ఉపాధ్యాయుల్లో సామాజిక స్పృహ పెరగాలని అఖిల భారత రచయితల వేదిక అధ్యక్షుడు జూకంటి జగన్నాథం కోరారు. సిరిసిల్లలోని శివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జూకంటి జగన్నాథం మాట్లాడుతూ నేటితరం ఉపాధ్యాయుల్లో సామాజిక స్పృహ లోపించిందని ఉపాధ్యాయులు అనునిత్యం విద్యార్థిగా ఉంటూ నిరంతరం అధ్యాయనం చేయాలని ప్రశ్నించే స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. దశాబ్ధకాలంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలను మినీ గురుకులాలుగా మార్చాలన్నారు. సమాజంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచడంలో సామాజిక స్పృహ కలిగించడంలో సామాజిక సేవలో టీఎస్‌యూటీఎప్ ముందు వరుసలో ఉందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కోండ శ్రీధర్ మాట్లాడుతూ అనేక ఐక్య ఉద్యమాల రూపశిల్పి టీఎస్‌యూటీఎఫ్ అని, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీలో ప్రధాన భూమిక పోషిస్తోందని తెలిపారు. విద్యారంగంలో అన్ని విభాగాల్లో ఉన్న ఏకైక సంఘం టీఎస్‌యూటీఎఫ్ అని అన్నారు. కార్మిక, కర్షకుల పక్షాన టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, ఉపాధ్యక్షుడు అంబటి రమేష్, కోశాధికారి పర్కాల రవీందర్, వంగ మల్లేశం, కార్యదర్శి ఆడెపు శివకుమార్, కొత్వాల్ ప్రవీణ్, పాముల స్వామిగౌడ్, జంగిటిరాజు, లక్ష్మణ్, తెలంగాణ రచయిత వేదిక జిల్లా అధ్యక్షుడు వెంగళి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

ఇల్లంతకుంట, ఏప్రిల్ 13: మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మత్స్య సహకార సంఘాలకు అవగాహన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 20వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజనను అమలు చేస్తోందన్నారు. మత్స్యకారులు చేపల పెంపకంలో సాంప్రదాయ పద్ధతులను వదిలిపెట్టి ఆధునిక పద్ధతులు పాటించాలన్నారు. చేపలు, రొయ్యలతో పచ్చళ్లు తయారు చేయడంపై ప్రకృతి పర్యావరణ సంస్థ అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. జిల్లాలో చేపల పెంకానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. సమావేశంలో జిల్లా మత్స్యపారిశ్రామిక సంఘ ఛైర్మన్ చొప్పరి రామచంద్రం, నాయకులు ఎంద్ర నారాయణ, యామ ఆంజనేయులు, రమేష్, రామచంద్రంలతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

దేవుడి, ప్రభుత్వ భూములను కాపాడుకోవాలి

- అఖిలపక్ష నాయకులు - మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని తీర్మానం

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 13: సిరిసిల్లలోని విశ్వనాథ దేవాలయం, ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని అఖిలపక్ష నాయకులు అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం సీపీఐ జిల్లా కార్యాలయంలో అఖిల పక్ష నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సిరిసిల్ల పట్టణం శాంతినగర్ సర్వేనంబర్ 1563లోని విశ్వనాథ దేవాలయానికి సంబంధించిన మూడు గంటల భూమి అదే విధంగా 1581 సర్వే నంబర్‌లో దాదాపు రూ. 20 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూముల పరిరక్షించాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. భూ కబ్జాదారులకు అనుకూలంగా లేఅవుట్ అనుమతులు ఇచ్చిన మున్సిపల్‌టౌన్ ప్లానింగ్ అధికారిపై, సర్వే నిర్వహించి కబ్జాదారులకు అనుకూలంగా తప్పుడు నివేదిక ఇచ్చి జిల్లా సర్వేయర్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వేనంబర్ 1563, 1581లోని భూముల కబ్జాపైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు మరోసారి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇవ్వాలని అఖిలపక్ష తీర్మానం చేసింది. సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇవ్వాలని అఖిల పక్షం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రావాలని తీర్మానం చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, సోమ నాగరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, ఖానాపురం లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, మాలమహానాడు రాష్ట్ర నాయకుడు రొడ్డ రాంచంద్రం, సీపీఎంఎల్ (న్యూ)రాష్ట్ర నాయకుడు సోమిశెట్టి దశరథం, బీఎస్పీ జిల్లా నాయకుడు చిట్యాల మధు, టీజేఎస్ జిల్లా నాయకుడు కంకణాల అంజన్న పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

అద్దెకు ఇవ్వబడును.
కరీంనగర్ టు వేములవాడ మేయిన్ రోడ్ శాంతినగర్, సమ్మక్క చౌరస్తా ముందు 2000 SFT షటర్స్ (సెల్లార్ సౌకర్యం కలదు). షోరూం, హాస్పిటల్స్, బ్యాంక్, ఫైనాన్స్ ఆఫీస్‌లకు అనువైనది. సంప్ర: 94400 03085.
AJK- 158638

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, HNK. Contact : Srikanth. 7013397258, 8328168015
AJW-188051

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near Gorrekunta, Pothurajpally, Warangal. Contact : Srikanth. 7013397258, 8328168015
AJW-18805

WANTED
» SOUS CHEF for Newly Opening Multi -Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344 b@gmail.com
AJB-182035

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18K. Ph: 9160900024, 9640400073
AJH-002188

EDUCATION
★ తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా 10th, ఇంటర్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పి.జి., డైరెక్ట్ ఫైనల్ ఇయర్. 100% పాస్ గ్యారంటీ ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Cell : 8019383310
AJH-002186

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

యశోద హాస్పిటల్స్
యశోద మెడికల్ సెంటర్
3-1-397/ఎ, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ప్రక్కన, అంబేద్కర్ రోడ్, కరీంనగర్
సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది
హెమాటో ఆంకాలజి వ్యాధులు : ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లుకేమియా, లింఫోమా, మైలోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్	డా॥ మాధవ్ దంతాల MD, DM (Medical Oncology, NIMS)	16-04-2024 3వ మంగళవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
రక్తనాళాలకు వ్యాధులు : రక్తప్రసరణ ఆగిపోవుట, పాదములు నల్ల బడుట, రక్తనాళములు చిట్లి పోవుట, కాళ్ళ నరాలు ఉబ్బడం, రక్తనాళాల పునరుద్ధరణ	డా॥ డి. ప్రభాకర్ MS, M.Ch (Vascular & Endovascular)	
ఊపిరితిత్తుల వ్యాధుల కన్సల్టేషన్: దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శ్వాస తీసుకోవటంలో కష్టం, టీబి (క్షయ), ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్, ఆస్తమా ఊపిరితిత్తుల క్యాన్సర్	డా॥ విశ్వేశ్వరన్ బి. MD, DNB, DM (Pulmonary & Critical Care)	17-04-2024 3వ బుధవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
కార్డియాలజి వ్యాధులు : పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు, గుండె దడ, ఆయాసం, ఇతరల అన్ని రకముల గుండె జబ్బులు కలవారు	డా॥ కిరణ్ తేజ వరిగొండ MBBS, MD (Gen Med), DM (Cardiology) SJICR	
గ్యాస్ట్రో వ్యాధులు : జీర్ణకోశ, ఊబకాయం, అబ్డామినల్ క్యాన్సర్ మరియు ప్రేగులకు సంబంధించిన వ్యాధుల	డా॥ కిరణ్ పెద్ది MRCP (UK), FRCP (London), CCT Gastro (UK), Fellowship in Advanced Endoscopy & IBD (Australia)	18-04-2024 3వ గురువారం ఉదయం10 గం॥ నుండి సాయంత్రం 4 గం॥ వరకు
కిడ్నీ వ్యాధులు : మూత్రపిండాలలో రాళ్ళు, మంట, మూత్ర విసర్జనలో సమస్యలు, అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు	డా॥ దిలీప్ యం. బాబు MD, DM (Nephrology)	
కండరాలు, కీళ్ళ నొప్పుల వ్యాధులు : కండరాల నొప్పులు, కీళ్ళవాపులు, ఆటోఇమ్యూన్, అన్నిరకముల ఎముకల వ్యాధులు	డా॥ వి. రాజేంద్ర వరప్రసాద్ MD, DM Rheumatology, APLAR Fellow, Former Associate Professor in Rheumatology, NIMS	
గ్యాస్ట్రో వ్యాధులు : దీర్ఘకాలిక జీర్ణకోశ సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు - కామెర్లు, లివర్ గడ్డలు, పిత్తాశయం, పిత్తనాళంలో రాళ్ళు, క్లోమ గ్రంథి - రాళ్ళు పాంక్రియాస్ కాన్సర్, పేగుపూత, రెక్టమ్ కాన్సర్	డా॥ ఘనాదే జయంత్ MBBS, MS, DrNB (Surgical Gastroenterology) FIAGES, FALS (Robotic Surgery)	19-04-2024 3వ శుక్రవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
సర్జికల్ & రేడియేషన్ ఆంకాలజీ కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు పోస్టేట్ కాన్సర్	డా॥ సోమ శ్రీకాంత్ MS, MCh Surgical Oncology, FMAS, FICRS, FIAGES, FALS (Oncology)	

అపాయింట్‌మెంట్ కొరకు: 915 424 6125


SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

RE RELEASING ON 19TH APRIL




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.30am
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
BR హైటెక్ 70 - మాదాపూర్ 8.00am
శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 8.00am (special morning Show)
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.35
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25
సినీమార్క్ - ఆర్.సి.పురం 10.15,1.25,7.35,10.30
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
జెమిని 70mm - వరంగల్ 8.00am
శ్రీదేవి - హన్మకొండ 10.50am
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



వెంకటరమణ/సుధాసత్తి కాంప్లెక్స్ - కాచిగూడ
శ్రీసాయిరాజ 70ఎంఎం - ముషీరాబాద్
SRI VEERABHADRA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్
తారకప్రభ - ఇసిఐఎల్ 6.00pm
మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00pm
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



INOX వెక్టెస్ సత్వ - కవాడిగూడ 1.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35am
SHIVA SAI FILMS 9030161717

SUPER HIT నేడే చూడండి



ఆర్తి 70 - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30 am
జెమిని 70 - మంచిర్యాల 11.00,2.00,6.00,9.00
సాయి డీలక్స్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30am
PVR ఎస్2 సినిమాస్ - వరంగల్ 11.30am
సాయిరాం 70ఎంఎం - ఖమ్మం 11.30am
శివ 70ఎంఎం - కరీంనగర్ 11.30am
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 13: పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లతోపాటు సంక్షేమ రంగానికి సంబంధించిన మెస్ బిల్లుతో పాటు డైట్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ఓ డిగ్రీకళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్‌లకు సంబంధించిన డైట్ చార్జీలు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను మూడువేల రూపాయలకు పెంచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోతే సమస్యలపై ఏవిధంగా చర్చిస్తారన్నారు. పెండింగ్‌లో ఉన్న 7,800కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయడంతోపాటు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్, రాకేష్, సహాయ కార్యదర్శి కళ్యాణ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA (GANESH) 9296509333

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



PRK FILMS 8919077130/9154578901

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
మరియు మీ అభిమాన థియేటర్లలో
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
ఇంద్ర పద్మావతి 70 ఎంఎం - కాచిగూడ 2.30pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.30,6.30
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.15pm
సెన్సేషన్ పన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,6.30
కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

శ్రీలక్ష్మీఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
ఈశ్వర్ 70 ఎంఎం- అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
సంగీత 70 ఎంఎం- ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 1100,6.00,900
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15



అపర భద్రాద్రికి బ్రహ్మోత్సవ శోభ

- సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధం
- రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించనున్న కలెక్టర్ పమేలా సత్పతి
- రేపటి నుంచి ఉత్సవాలు ప్రారంభం

ఇల్లందకుంట, ఏప్రిల్ 13: మండల కేంద్రంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 15 నుంచి 27వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 17న శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆలయ చరిత్ర రామాయణంతో ముడిపడి ఉంది. త్రేతాయుగంలో రాముడు, లక్ష్మణుడు, సీతా అరణ్య వాసం చేస్తూ ఇక్కడ సేద తీరుతన్న సమ యంలో తన తండ్రి దశరథ మహరాజు మరణ వార్త తెలిసింది. ఇక్కడి ఇల్లంద వృక్షం పలుకులతో శ్రీరాముడు తన తండ్రికి శ్రాద్ధకర్మలు జరిపించారని ఆలయ పూజారులు చెబుతారు. అప్పటి నుంచి ఈ గ్రామానికి ఇల్లందకుంట అని పేరు పెట్టారు. ఇల్లందకుంట ఆలయంలో సీతారామచంద్రులను పుట్టు దేవుడిగా అభివర్ణిస్తారు. ఆలయ ఉత్సవ మూర్తులకు పుట్టు మచ్చలు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. రాముడు అరణ్యవాసంలో భాగంగా ఇక్కడ 13 రోజులు ఈ పరిసర గ్రామాల్లో సంతరించాడని పెద్దలు చెబుతారు. అందుకే ఈ గ్రామాల పేరు లక్ష్మాజిపల్లె, శ్రీరాములపల్లె, సీతంపేట, సిరిసేడు, లక్ష్మన్నపల్లెగా ఉన్నాయి. ఈ నెల 15నుంచి 27వరకు జరగనున్న బ్రహ్మో త్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మొహంతి, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ కార్యానిర్వాహణాధికారి కందుల సుధాకర్ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు. హుజూ రాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, ఏసీపీ శ్రీనివాస్‌జీలు స్థానిక అధికారులచే సమీక్ష సమావేశాలు నిర్వహించారు.



శ్రీసీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులు

● లక్షలాదిగా తరలిరానున్న భక్తులు

బ్రహ్మోత్సవాలకు సుమారు లక్షకుపైగా భక్తులు హాజరు కానున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు (శ్రీరామనవమి రోజు) జమ్మికుంట కాటన్, రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య సదుపాయం అందించేందుకు 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట రూరల్ సీఐ కోరె కిశోర్, ఎస్‌ఐ రాజకుమార్‌ల భారీ బందోబస్తు నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాల్లో 18 సీసీ కెమెరాలు అమర్చారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం.

- కందుల సుధాకర్, ఆలయ ఈవో, ఇల్లందకుంట



దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.

బ్రహ్మోత్సవాల వివరాలు

- 15న సోమవారం రాత్రి 7 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తుల బాహ్యామందిర ప్రవేశం
- 16న మంగళవారం సాయంత్రం 6 గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ
- 17న బుధవారం ఉదయం 9గంటలకు ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ట, ఉదయం 10 గంటలకు ఎదుర్కోళ్లు, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసీతారాముల కల్యాణం, రాత్రి 9 గంటలకు శేషవాహన సేవ
- 18న గురువారం ఉదయం 10 గంటలకు పట్టాభిషేకం, సువర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు ప్రభుత్సోత్సవం ప్రారంభం
- 19న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్సోత్సవం, రాత్రి 9 గంటలకు గరుడవాహన సేవ
- 20న శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్సోత్సవం, రాత్రి 9 గంటలకు హనుమత్ వాహన సేవ
- 21న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్సోత్సవం, రాత్రి 9 గంటలకు గజవాహన సేవ, అనంతరం సదస్యం, వేదాశీర్వచనం.
- 22న సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్సోత్సవం ముగింపు, రాత్రి 9 గంటలకు అశ్వవాహన సేవ, డోపోత్సవం.
- 23న మంగళవారం సాయంత్రం 6 గంటలకు శకటోత్సవం, రాత్రి 7గంటలకు సూర్య రథోత్సవం (చిన్నరథం)
- 24న బుధవారం సాయంత్రం 7గంటలకు స్వామివారు చంద్రరథోత్సవం (పెద్దరథం) మీదకు వస్తారు.
- 25న గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులకు స్వామివార్ల దర్శనం, సేవల అనంతరం తిరుమాడ వీధుల్లో చంద్రరోథత్సవం (పెద్దరథం) ఊరేగింపు. రాత్రి 7గంటలకు మహాపూర్ణాహుతి, మహాకుంభ సంప్రోక్షణ
- 26న శుక్రవారం ఉదయం 9గంటలకు అష్టోత్తరశత (108) కలశాభిషేకం, అవబృధ చక్రస్నానం. రాత్రి 9గంటలకు ద్వాదశారాధన, శ్రీపుష్పయాగం (నాఖబలి)
- 27న శనివారం రాత్రి 7గంటలకు సప్త వరణాలు, ఏకాంతసేవ

గంజాయిపై ఉక్కుపాదం

- ఐదుగురు విక్రయదారుల అరెస్టు
- రెండు కిలోల గంజాయి సీజ్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ



మాట్లాడుతున్న వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 13: గంజాయి రవాణా, వినియోగంపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడ పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఐదురుగురిని అరెస్టు చేసి వారి వద్దనుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనపరచుకుని సీజ్ చేశామన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్యామ్ దివాకర్, వేములవాడ పట్టణానికి చెందిన మల్లికార్జున్, కామారెడ్డికి చెందిన కట్కూరి భాను, మంచిర్యాలకు చెందిన పరికిపండ్ల అన్వేష్ అలియాస్ బన్ని, వేములవాడ పట్టణం సుభాష్‌నగర్‌కు చెందిన మర్రిపల్లి సురేష్ అనే విక్రయదారుల నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న మరికొందరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు. గంజాయి మహమ్మారిని తరమికొట్టడంలో భాగంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వేములవాడ ప్రాంతంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. గంజాయి విక్రయించినట్లు తెలిసినా, గంజాయిని సేవిస్తున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని లేదా 100కు డయల్ చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చురుకుగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు రాజశేఖర్, తిరుపతి, శంకర్, గోపాల్, సతీష్‌లకు డీఎస్పీ నాగేంద్రచారి రివా ర్డులను అందజేసి అభినందించారు. సమావేశంలో రూరల్, పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై మారుతి, టౌన్ ఎస్సై అంజ య్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కౌన్సిల్ సభ్యుల తనిఖీలు

- 8 క్లినిక్‌లపై కేసులు



నిర్వాహకుడిని వివరాలను అడుగుతున్న డాక్టర్ సురేష్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 13: తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ బృందం వైద్యులు డాక్టర్ సరేష్, డాక్టర్ రితేష్, డాక్టర్ గౌతం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో పలు క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. చాలా చోట్ల అనుమతులు లేకుండా ఆర్‌పీలు డాక్టర్లమంటూ ప్రచారం చేసుకుంటూ వైద్యం చేస్తున్నారని వారి తనిఖీల్లో తేలింది. కొందరు బెడ్లు కూడా ఏర్పాటు చేసి వైద్యం చేస్తున్నట్లు తనిఖీ బృందం గుర్తించింది. జిల్లా కేంద్రంలోని గోదాంగడ్డలోని వేంకటేశ్వర వైద్యాలయం, హెవెన్లీ క్లినిక్, హెల్త్‌కేర్ క్లినిక్, రాంనగర్‌లోని లక్ష్మి, సాయిరాం, కావ్య క్లినిక్‌లతో పాటు అర్షి క్లినిక్, సాయిరాం, లలిత పాలి సెంటర్లను తనిఖీ చేశారు. ఇందులో అర్షి క్లినిక్ మినహా మిగతా క్లినిక్‌లన్నీ అర్హత లేకుండా నిర్వహిస్తున్నారని, వారిపై కేసు నమోదు చేసినట్లు డాక్టర్ నరేష్ తెలిపారు. చింతకుంట క్రాస్ రోడ్‌లోని సాయిరాం నర్సింగ్ హోం, లలిత పాలీ సెంటర్, అర్షి క్లినిక్‌లలో అర్హత గల డాక్టర్లు ఉన్నప్పటికీ నర్సింగ్ హోం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి అనుమతులు తీసుకోకపోవడంతో వాటికి అనుమతులు తీసుకోవాలని నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. మిగతా క్లినిక్‌ల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు వారు తెలియచేశారు. అర్హత లేకున్నా యాంటిబయాటిక్స్ మందులు రాస్తున్నారని, స్టెరాయిడ్స్ ఇస్తు న్నట్లు తమ తనిఖీల్లో తేలిందన్నారు.

వంతెన నిర్మాణ సామగ్రి చోరీ

ముత్తారం, ఏప్రిల్ 13: మండలంలోని ఓడేడు గ్రామ శివారులోని మానేరుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ సామగ్రి చోరీ జరిగినట్లు సైట్ ఇన్‌చార్జి సయ్యద్ బాబా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ మధుసూదన్‌రావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, ఏప్రిల్ 13: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం సుదూర ప్రాంతాలకు చెందిన అనేక మంది భక్తులు క్షేత్రానికి తరలి వచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. అక్కడి నుంచి భక్తులు నేరుగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వ హించారు. ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

వేములవాడ, ఏప్రిల్ 13: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాజరాజేశ్వర స్వామి, సీతారామ చంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు శనివారం ఉదయం రాజరాజేశ్వర స్వామివారి కి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సీతారామ చంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారాభిషేకం, పరివార దేవతార్చనలు నిర్వ హించారు. ఉత్సవాలలో భాగంగా సాయంత్రం వేళ లక్ష్మీఅనంతపద్మనాభస్వామి, పార్వతీ రాజరాజేశ్వరస్వామి వార్లను పెద్ద సేవపై ఊరేగించాల్సి ఉండగా, వాతావర ణం అనుకూలంగా లేని కారణంగా పెద్ద సేవను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

గోదావరిలో దూకి యువతి ఆత్మహత్య

య్యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 13: గోదావరిఖనికి చెందిన ఆర్షియా అనే యువతి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. బాపూజీనగర్‌కు ఆర్టీసీ ఉద్యోగి అబ్దుల్లా కుమార్తె ఆర్షియా కుటుంబ సమస్యలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో శుక్రవారం రాత్రి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. అబ్దుల్లా కుమారుడు నిస్సార్ 2020 అక్టోబరులో గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

రెండు కార్లు ఢీ.. ఇద్దరి దుర్మరణం

- మరొకరికి తీవ్ర గాయాలు

వనస్థలిపురం, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): అతివేగం ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. నిద్రమత్తులో అతివేగంగా కారు నడిపి డివైడర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన బొల్లం ప్రణయ్‌కుమార్(29) ప్రైవేట్ ఉద్యోగి. మీర్‌పేట్‌లోని నందిహిల్స్‌లో ఉంటున్నాడు. ప్రకాశం జిల్లా సంతనూతల మండలం గుడిపాడు గ్రామానికి చెందిన కుంచాల రవీందర్‌బాబు(29) ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ వనస్థలిపురం ఎస్‌కేడీ నగర్‌లో ఉంటున్నాడు. వీరిద్దరూ స్నేహితులు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి 2.30 గంటలకు స్విఫ్ట్ కారు(టీఎస్22టీఏ 0898)లో తుర్కయాంజాల్ నుంచి బీఎన్‌రెడ్డినగర్‌కు వస్తున్నారు. అదేసమయంలో నల్గొండ జిల్లా మల్లేపల్లి సమీపంలోని వడ్డెమోనిగూడెం తండాకు చెందిన ఇస్లావత్ దస్రు(26)తన క్రేటా కారు(టీఎస్05ఈసీ0123)తో బీఎన్‌రెడ్డినగర్ నుంచి తుర్కయంజాల్ వైపు వెళ్తున్నాడు. గుర్రంగూడ చౌరస్తా దాటిన తర్వాత నిద్రమత్తులో అతివేగంతో డివైడర్‌ని ఢీకొని అవతలి వైపు నుంచి వస్తున్న స్విఫ్ట్ కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్విఫ్ట్ కారులోని బొల్లం ప్రణయ్ కుమార్, కుంచాల రవీందర్ బాబు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనా స్థలంలోనే ఇద్దరూ మృతి చెందారు. ఇస్లావత్ దస్రుకు తీవ్ర గాయాలు కాగా అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రణయ్‌కుమార్(ఫైల్)

● బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో మరొకరు..

అంతర్గాం: రామగుండం కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ ఏరియా మల్యాలపల్లి వద్ద రాజీవ్ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చొప్పరి ఓదెలు(41) అనే విలేకరి మృతిచెందాడు. రామగుండం ఎస్సై కే సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కుర్మపల్లికి చెందిన ఓదెలు తన ద్విచక్ర వాహనంపై గోదావరిఖని వస్తున్నాడు. భద్రాచలం డిపోకు చెందిన ఆర్‌టీసీ బస్సు (టీఎస్28జెడ్0105) వెనుక నుంచి ఢీకొట్టగా ఓదెలు అక్కడికక్కడే మృతిచెందాడు. ఓదెలుకు భార్య స్వరూప, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓదెలు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ తెలిపారు.

ఘనంగా నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



ఆలయంలో ప్రత్యేకపూజలో పాల్గొన్న కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట, ఏప్రిల్ 13: గంభీరావుపేట మండలం కొళ్లమద్ది గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం శివ పంచాయతన, నవగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురవారం ప్రారంభమైన ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారంతో ముగిసాయి. గురువారం విగ్రహ ఊరేగింపు, గణపతి పూజ, పుణ్యావచనం, అఖండ దీపారాదన, హోమాది కార్యక్రమాలను నిర్వహించారు. నాఫ్స్‌కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కేశవరావు, శ్రీధర్‌పంతులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చాత్రబోయిన లక్ష్మణ్, నాయకులు దయాకర్‌రావు, సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్, గంద్యాడపు రాజు, ముదిరాజ్ సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శివపంచాతయన ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రాచర్ల విశ్వనాథశర్మ, శ్రీనివాస్‌శర్మ నేతృత్వంలోని పురోహితులు ఆవాహిత దేవతా పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసాంగ హోమం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా దాసాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



హోమంలో పాల్గొన్న దంపతులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13: మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివారులోని రాచర్ల కోటలో గల దాసాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేకం, గణపతి పూజ, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన వంగాల లత-రవీందర్ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, బాల్‌రెడ్డి, భీమేశ్వర్, లక్ష్మీనారాయణ, సత్యం, కృష్ణ, రాజయ్య, కిషన్, గౌస్, కిషన్, భూపాల్‌రెడ్డి, కిష్టారెడ్డి, రామచంద్రం, భాస్కర్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 13: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం సభ్యుడైనా భూక్య నవీన్‌నాయక్- పద్మ దంపతుల కూతురు మౌనిక వివాహానికి కరీంనగర్ పాల డెయిరీ అందించిన పుస్తె మట్టెలను శనివారం పెండ్లి మండపంలో వధువుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లేశం, పాల కేంద్రం అధ్యక్షుడు మల్లవేణి దేవయ్య, ఉపాధ్యక్షుడు సలేంద్రీ ఎల్లయ్య, కార్యదర్శి కాసారాపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు అందజేత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13: మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పలువురు శనివారం విరాళాలు అందజేశారు. గ్రామంలోని స్వర్గీయ మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి కుమారుడు నేవూరి సురేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య ప్రమీల, కూతురు సౌజన్యరెడ్డిలు 50వేల రూపాయలు, హైదరాబాద్‌లో స్థిరపడిన ఎల్లారెడ్డిపేట వాసి ముప్పవరం ప్రభాకర్‌రావు కుటుంబసభ్యులు 10,116 రూపాయలు, స్థానిక ప్రీతి పిల్లల ఆసుపత్రి వైద్యుడు అమరేందర్‌రెడ్డి ఐదు వేల రూపాయలు, సాయిబాబా ఆలయ అర్చకుడు గుండయ్యశర్మ రెండు వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్, కార్యదర్శి బాలరాజుయాదవ్, సభ్యులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్, దాసు పాల్గొన్నారు.

వైభవంగా కాలభైరవస్వామి ప్రతిష్ఠ మహోత్సవం



గాంధీనగర్‌లో అలయ కలశాల ఊరేగింపు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 13: సిరిసిల్ల పట్టణం గాంధీనగర్‌లోని హనుమాన్ ఆలయంలో కాలభైరవ స్వామి ప్రతిష్ఠమహోత్సవాలతోపాటు అలయ గోపుర కలశ పూజలు అత్యంత వైభవంగా శనివారం ప్రారంభమాయ్యాయి. గాంధీనగర్‌లోని భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర సామి అలయంలో నూతనంగా నిర్మించిన కాలభైరవ స్వామి అలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలతోపాటు అలయ గోపుర కలశపూజలు పూజారి రాచర్ల రఘురామశర్మ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో డుప్పు వాయ్యిదాలతో అలయ గోపుర కలశాల ను ఊరేగించారు. అనంతరం అలయంలో శాంతి పాఠం, స్వస్తివాచనం, యాగశాల ప్రవేశం, గణేశ, మాతృకయోగిని, వాస్తు క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్రమండల స్థాపన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ స్థాపిత దేవతాహవనం, జలాధివాసం పూజలతోపాలు కాలభైరవ స్వామి మహాయాజ్ఞాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజపూర్ణచందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అడెపు రవీందర్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, అలయ కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్, ఉపాధ్యక్షుడు కోడం అమర్‌నాథ్, సహాయ కార్యదర్శి పత్తిపాక వేణుగోపాల్, కోశాధికారి కొమాకుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవం

కోనరావుపేట, ఏప్రిల్ 13: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు బంజారా నృత్యాలను చేయగా పలువురుని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం గీతా భవాని, ఉపాధ్యాయులు శారదా వాణి, రవీందర్, లకావత్ రవి, తిరుపతి, అజ్మీర రాజు, కృష్ణవేణి, ఊర్మిళ, మంజుల తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు

మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి





సిరిసిల్ల, ముస్తాబాద్‌లో శ్రీపాదరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 13 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. శనివారం సిరిసిల్ల పట్టణ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శివనగర్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు వేరువేరుగా దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా శ్రీపాదరావు బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీలో శ్రీపాదరావు కీలకపాత్రను పోషించారని అన్నారు. శ్రీపాదరావు తనయుడు మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండీ ఖాజా, ప్రధాన కార్యదర్శులు వంగ మల్లేశంగౌడ్, వెంగళ అశోక్, రియాజొద్దిన్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిందం శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిమల్ల భాను, జిల్లా కార్యదర్శి అక్కెని సతీష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు శ్రీరాముల వెంకటేశం, జిల్లా ఎస్సీ సెల్ కో కన్వీనర్ మంగ కిరణ్, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు ఆశయాల సాధనకు పాటుపడదామన్నారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, నాయకులు బాలపోచయ్య, కర్ణాకర్‌రెడ్డి, బడుగు లింగం, యాస తిరుపతి, మచ్చ రాజేశం, ఒగ్గు మధు, ఎర్రోజు సంతోష్‌కుమార్, రేగుల కార్తీక్, సురేందర్‌రెడ్డి, జమాల్, చంద్రమౌళి, ఆంజనేయులు, అనీల్, రాజు, రవి, దాసు, కుమార్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శీల ప్రశాంత్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్‌రెడ్డి, వెల్మల రాంరెడ్డి, అన్నం శ్రీధర్‌రెడ్డి, మద్దికుంట సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

దేవస్థానం స్థలం లీజుకు వేలం

సిరిసిల్ల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలోని విశ్వనాథస్వామి దేవస్థానానికి సంబంధించిన 22 గుంటల ఖాళీ స్థలాన్ని సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలాన్ని నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో మారుతీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదిన 11 గంటలకు విశ్వనాథ స్వామి దేవస్థానంలో వేలం నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం 14వ తేది నుంచి టెండర్ ఫారాలు 200 రూపాయలు చెల్లించి పొందవచ్చని తెలిపారు. స్థలం లీజు మూడు సంవత్సరాల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత

రుద్రంగి, ఏప్రిల్ 13: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రం శివారులో ఏర్పాటు చేసిన జిల్లా చెక్‌పోస్ట్ వద్ద శనివారం నగదును పట్టుకున్నారు. రుద్రంగి నుండి కలికోట వెళుతున్న మహిళా వద్ద 58 వేల రూపాయలు, కోరుట్ల నుంచి వేములవాడ వైపు వెళ్తున్న కారులో 62 వేల రూపాయలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సావాలు

ముస్తాబాద్, ఏప్రిల్ 13: మండలంలోని పోతుగల్‌లో గల హనుమాన్ ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠపనోత్సావాలు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నందు పట్ల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ తన్నీరు గౌతంరావు, ద్యావతి పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గోద అంజిబాబు, పుట్ట శ్రీను, గోద శ్రీను పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపవద్దు

వీర్నపల్లి, ఏప్రిల్ 13 : మద్యం తాగి వాహనాలు నడపద్దని ఎస్సై రమేష్ అన్నారు. వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామ శివారులో ఏఎస్‌ఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన సరైన ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. మద్యం తాగిన వారికి జరిమానా విధించారు. తనిఖీల్లో కానిస్టేబుల్ ప్రశాంత్, సిబ్బంది ఉన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



తంగళ్లపల్లిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఫాజుల్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో..

తంగళ్లపల్లి, ఏప్రిల్ 13: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజని, వైస్‌ప్రిన్సిపాల్ సుదా సింధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాణిశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ముందస్తు జయంతి వేడుకలు ఫాజుల్‌నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 13: జిల్లాలో నేటి నుంచి ఈ నెల 20 వరకు అగ్నిమాపకశాఖ వారోత్సవాలు నిర్వహిస్తామని అగ్నిమాపకశాఖ ఇన్‌చార్జి ఫైర్ అధికారి నర్సింహాచారి శనివారం తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాల రూపకల్పన చేశామన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు రెండు నిముషాలు అగ్నిప్రమాదాల బారిన పడిన వారికి సంతాప సూచకంగా మౌనం పాటిస్తామన్నారు. ఫైర్ స్టేషన్‌లో ఎగ్జిబిషన్ ఏర్పరిచి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించే స్టాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఫైర్ సర్వీస్ డే సందర్భంగా ప్లాగ్స్ పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల 15న బస్టాండ్, పార్క్, మార్కెట్‌లలో ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్రాల్లో 3కె రన్ నిర్వహిస్తారు. ఈ నెల 16న కళాశాలలు, పాఠశాలలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గృహ సముదాయాలలో ఎల్‌పీజీ గ్యాస్ ప్రమాదాల నివారణపై మహిళలకు అవగాహన కల్పిస్తామని వివరించారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 17న ఆసుపత్రుల వద్ద అగ్నిమాపక నివారణపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈనెల 18న పెట్రోలు పంపులు, ఎల్‌పీజీ గోడౌన్స్, పరిశ్రమలలో ఫైర్ డ్రిల్స్, వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. ఈనెల 19న వాహన ర్యాలీ నిర్వహించి ఫంక్షన్ హాల్స్, వ్యాపార కేంద్రాలు, మాల్స్ సినిమా థియోటర్‌లలో ఫైర్ డ్రిల్స్ నిర్వహిస్తామన్నారు. ఈ నెల 20న అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 10న నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

అలరించిన వీరబ్రహ్మేంద్ర స్వామివారి నాటక ప్రదర్శన

చందుర్తి, ఏప్రిల్ 13: చందుర్తి మండల కేంద్రంలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిలవారి చరిత్రకు సంబంధించిన నాటకం శనివారం రాత్రి సాదు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన నాటకం అలరించింది. నాటకంలో బ్రహ్మంగారి జననం, ఆయన వృత్తి, ఇతర కాలజ్ఞాన ఘట్టాన్ని చూసించారు. గోవిందమాంబతో బ్రహ్మగారి వివాహం, సిద్దప్ప శిష్యరికం,ఇతర కాలజ్ఞాన పటిమ కార్యక్రమాలను చూపించారు. కక్కయ్య, పోశవ్వల నాటకం ఆందరినీ అలరించింది. నవాబుకు సిద్దప్ప మహిమ, కాలజ్ఞానం చెప్పడం, పాత్రదారులకు అనుగుణంగా కళాకారుల వేషధారణ ఆకట్టుకుంది.

సీఎంపై అసభ్యపదజాలతో ట్రోల్‌చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 13: సీఎం రేవంత్‌రెడ్డిని అసభ్యపదజాలంతో ట్రోల్‌చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా కో- ఆర్డినేటర్ గడ్డం మధుకర్ కోరారు. శనివారం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రఘుపతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గాంధీభవన్‌లో మాట్లాడిన వీడియోను అసభ్య పదజాలంతో ట్రోల్‌చేస్తూ ఎక్స్‌లో పోస్టుచేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నల్లబాలు ఐడీ కలిగిన వ్యక్తి అసభ్యకరమైన వీడియోను ఎక్స్‌లో పోస్ట్‌చేశారని, సదురు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎక్స్ ఐడీని బ్లాక్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు చిందం శ్రీనివాస్, ఆంజనే యులు, గడ్డం కిరణ్, సతీష్, ముస్తాఫా, శ్రవణ్ ఉన్నారు.

పత్తిపాక మోహన్‌కు బిహూవన్ పురస్కారం



పత్తిపాక మోహన్‌కు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 13: సిరిసిల్లకు చెందిన కవి, బాలసాహితీవేత్త డాక్టర్ పత్తిపాకమోహన్‌కు బెంగుళూరులోని అస్సాం అసోసియేషన్ అస్సాం నూతన సంవత్సర బిహూ సందర్భంగా బిహూవన్ పురస్కారాన్ని అందించి సత్కరించారు. అస్సాం, తెలంగాణ సాహిత్య స్నేహానికి గుర్తుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు అధ్యక్షుడు డాక్టర్ మణిదీప్‌దాస్, కార్యదర్శి బిజాస్‌హజారికా తెలిపారు.

పురస్కార సత్కారం సందర్భంగా అస్సాం సాంస్కృతిక చిహ్నమైన గాంఛా, ఖడ్గమృగం చిహ్నం జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల మానేరు రచయితల సంఘం అధ్యక్షుడు టీవీ నారాయణ, ఎలగొండ రవి, అడెపు లక్ష్మణ్, జిందం అశోక్, దేవానందం, గణేష్, అంకారపు రవి, వంశీ, సౌమ్య, ధరణి, దీపిక, అనిత, మహేష్, అర్జున్, తదితరులు అభినందనలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన 'కొమిరిశెట్టి'

గంభీరావుపేట, ఏప్రిల్ 13: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గంభీరావుపేట మండలం గోరంటాలకు చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డిని కొమిరిశెట్టి తిరుపతి కలిసారు. మున్నూరుకాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డితో కొమిరిశెట్టి తిరుపతి

టీకాలతో చిన్నారులు రోగనిరోధక వ్యవస్థ మెరుగు



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

చందుర్తి, ఏప్రిల్ 13: టీకాలతో చిన్నారుల్లో రోగ నిరోధక వ్యవస్థ మెరుగుపడి వ్యాధులు నివారించడానికి దోహదపడతాయని జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతీ బుధ, శనివారాల్లో చిన్నారులకు వేసే టీకా కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో శనివారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్వాతం, టీబీ, మెదడువాపు, పోలియో తదితర వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ప్రతీ నెల ఐదేళ్లలోపు చిన్నారులకు వైద్యశాఖ ద్వారా టీకాలు వేస్తోందన్నారు. గర్భిణులు, శిశువుల టీకా, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి సంపత్ ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి తేలేది నేడే

- హైదరాబాద్‌లో నేతల భేటీ
- సాయంత్రానికి ప్రకటించే అవకాశం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కాంగ్రెస్ పార్టీ తన కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి ఎవరో ఆదివారం ప్రకటించే అవకాశం ఉన్నది. నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడానికి మరో నాలుగు రోజులు మాత్రమే ఉండడడంతో ఆ పార్టీ పెద్దలు తెలంగాణలో మిగిలిపోయిన మూడు స్థానాలకు ఆదివారం అభ్యర్థులను ప్రకటిస్తారని తెలిసింది. కరీంనగర్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు, ప్రవీణ్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా, రాజేందర్‌రావుకే అభ్యర్థిత్వం దక్కే అవకాశం ఉందని తెలుస్తున్నది. రెడ్డి సామాజిక వర్గం అభ్యర్థుల సంఖ్య ఇప్పటికే ఎక్కువ కావడంతో ప్రవీణ్‌రెడ్డికి టికెట్ ఇవ్వడం లేదని సమాచారం. ఈ నెల 13న ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుని కరీంనగర్ అభ్యర్థి పేరును ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ హైదరాబాద్ లోనే ఉండడంతో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూడు స్థానాల అభ్యర్థుల విషయంలో చర్చించలేదని సమాచారం. ఆదివారం దీపాదాస్ మున్షీ కరీంనగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీకి వ్యతిరేకంగా చేపడుతున్న దీక్షలో పాల్గొంటారు. ఆమె సాయంత్రానికి హైదరాబాద్ తిరిగి వెళ్లిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రోహిత్‌చౌదరి, తదితర కమిటీ సభ్యులతో సమావేశమై తెలంగాణ పెండింగ్ అభ్యర్థుల గురించి మరోసారి చర్చించి తుది జాబితా ప్రకటిస్తారని సమాచారం.

● ప్రచారానికి నెల రోజులే సమయం..

ప్రచారానికి కేవలం నెల రోజులు మాత్రమే మిగిలి ఉండడం బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు నెల రోజులుగా నియోజక వర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో రెండేసి సార్లు పర్యటించి సమావేశాలు నిర్వహించడం అన్ని హంగులు సమకూర్చుకోవడం పూర్తి చేశారు. అభ్యర్థిని ఆదివారం ప్రకటించినా అన్ని వ్యవస్థలు సమకూర్చుకోవడానికి వారం రోజులు పడుతుందని కేవలం 20 రోజులు మాత్రమే ప్రచారానికి మిగిలి ఉంటుందని ఆశావహులు ఆందోళన పడుతున్నారు. అధిష్ఠానం ఆఖరి క్షణం వరకు నాన్చుతూ వచ్చి తమను పోటీ చేయమని పేర్లు ప్రకటిస్తే ఏం లాభమనే అభిప్రాయాన్ని కూడా ఆశావహులు వ్యక్తం చేస్తున్నారని తెలుస్తున్నది. అధిష్ఠానం చేస్తున్న జాప్యం పట్ల పార్టీ నేతలు, శ్రేణులు కూడా అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలో ప్రజలను కలవడం సాధ్యమవుతుందా ప్రచారం పూర్తి చేయగలుగుతామా అంటు వారు అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో టికెట్ ఆశిస్తున్న వారు డీలా పడుతున్నారని సమాచారం.

చెత్తను తొలగించిన అధికారులు

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

రుద్రంగి, ఏప్రిల్ 13: రుద్రంగి మండల కేంద్రంలో పలు కాలనీల్లో చెత్త పేరుకుపోయింది. దీంతో కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులపై 'అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ' అనే శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా ఎడిషన్‌లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని ఏడో వార్డులో పెరుకుపోయిన చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. పరిసరాలను శుభ్రం చేయడంలో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.



చెత్తను తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

యువతి వివాహానికి ఆర్థిక సాయం

రుద్రంగి, ఏప్రిల్ 13: మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువతి ఏల్లా ప్రమీలా వివాహానికి 2000-2001 పదో తరగతి పూర్వ విద్యార్థులు పది వేల రూపాయల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీనయ్య సూమారు ఎనిమిది వేల రూపాయలు విలువచేసే కూలర్‌ను యువతికి అందజేశారు. నిరుపేద యువతి తల్లిదండ్రులు గత సంవత్సరం మృతి చెందారు. దీంతో యువతి అనాథగా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతి వివాహానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలన్నారు. కొమిరె శంకర్, గడప వేణు, అల్లూరి గంగారెడ్డి, పడాల పవన్, ఏల్లా గంగాధర్ పాల్గొన్నారు.